GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణ దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY
క్రైమ్ మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
శుక్రవారం 20-1-2026 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

## స్మార్ట్ రేషన్ కార్డులతో పేద కుటుంబాలకు

# సంక్షేమ పథకాల భరోసా



- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క -ఖమ్మం జిల్లాలో 62 వేల కొత్త రేషన్ కార్డులు
- 1.06 కోట్ల కుటుంబాలకు ఉచితంగా సన్నబియ్యం పంపిణీ
- పతి నియోజకవర్గంలో రూ. 200 కోట్లతో అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు
- స్మార్ట్ రేషన్ కార్డు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

స్మార్ట్ రేషన్ కార్డులతో పేద కుటుంబాలకు సంక్షేమ పథకాల భరోసా లభిస్తుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం ఖమ్మం ఐడీఓసీ సమావేశ మందిరంలో నిర్వహించిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ నేడు స్వాతంత్ర్య దినోత్సవాన్ని కుల మత ప్రాంతాలకు అతీతంగా ఘనంగా నిర్వహించుకుంటున్నామని అన్నారు.

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:**


బ్రిటిష్ పాలనలో శతాబ్దాల పాటు బానిసలుగా జీవించిన భారతీయులు స్వాతంత్ర్యం కోసం ఎన్నో పోరాటాలు చేశారని 1885లో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఆవిర్భవించిన అనంతరం బ్రిటిష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా సాగిన స్వాతంత్ర్య ఉద్యమంలో ఎందరో పోరాట యోధులు ప్రాణత్యాగం చేశారని మరెందరో దశాబ్దాల పాటు జైళ్లలో గడిపారని గుర్తు చేశారు. వారి త్యాగాలు, పోరాటాల ఫలితంగానే నేడు భారతదేశం ప్రజాస్వామ్య దేశంగా ఆవిర్భవించిందని ప్రజలు తమ ప్రభుత్వాలను తామే ఎన్నుకుంటూ స్వేచ్ఛగా జీవించే అవకాశం లభించిందని పేర్కొన్నారు.ప్రజా ప్రభుత్వం

---

**ఉత్తమ లైన్ మెన్ గా ఈరోజు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, కలెక్టర్ చేతులు మీదుగా అవార్డు అందుకున్న మిత్రుడు యం.డి షరీఫ్ పాషాకు శుభాకాంక్షలు**



# అర్హులను వదలొద్దు.. అనర్హులకు ఉచితాలు ఇవ్వొద్దు




- అర్హులకె ఉచిత సంక్షేమ ఫలాలు అందాలి.
- అర్హత లేని వారు రేషన్ కార్డులను ప్రభుత్వానికి తిరిగి అందించాలి.
- భద్రాద్రి కొత్తగూడెం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా ప్రభుత్వం కృషి చేస్తోంది.
- పదవులు శాశ్వతం కాదు.. ప్రజల కోసం చేసిన పనులే శాశ్వతం.

**భద్రాద్రి కొత్తగూడెం ఆగష్టు 15**

అర్హులైన పేదలకు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత సంక్షేమ పథకాల ప్రయోజనాలు పూర్తిస్థాయిలో అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ మరియు చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. అర్హులను వదలొద్దని, అనర్హులకు ఉచిత సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందించవద్దని సూచించారు. రాష్ట్రంలో పేదవాడు ఆకలితో ఉండకూడదని, ఆకలి అనే మాట వినిపించకూడదనే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం ఆహార భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.దశనివారం కొత్తగూడెం క్లబ్‌లో నిర్వహించిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.

2లో

# అర్హులను వదలొద్దు.. అనర్హులకు ఉచితాలు ఇవ్వొద్దు



(మొదటి పేజీ తరువాయి)

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అంకిత్, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, ఇల్లెందు శాసనసభ్యులు కోరం కనకయ్య, కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ గణేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు తదితరులు పాల్గొన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆహార భద్రతలో భాగంగా అర్హులైన కుటుంబాలకు రేషన్ కార్డులు అందిస్తూ కుటుంబంలోని ప్రతి సభ్యునికి నెలకు ఆరు కిలోల చొప్పున ఉచితంగా బియ్యం అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో పేదలకు నాణ్యమైన సన్నబియ్యం అందిస్తున్నామని, పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం అదనపు వ్యయం చేస్తున్నప్పటికీ నిజమైన పేదల కడుపు నింపడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. ఉచిత సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన పేదలకే చేరాలని, అర్హత లేని వారు వాటిని పొందకుండా నిజమైన లబ్ధిదారులకు అవకాశం రాష్ట్రవ్యాప్తంగా ఆహార భద్రత కార్డులు కలిగి ఉండి, ప్రస్తుతం అర్హత లేని వారు తమ రేషన్ కార్డులను ప్రభుత్వానికి స్వచ్ఛందంగా తిరిగి అందించాలని మంత్రి కోరారు. అనర్హులు తమ కార్డులను ప్రభుత్వానికి రిటర్న్ చేయడం ద్వారా ఆ కార్డుల ద్వారా అందే ఆహార భద్రత ప్రయోజనాలు నిజమైన పేద కుటుంబాలకు చేరే అవకాశం కలుగుతుందని అన్నారు. అర్హత లేని వారు ప్రభుత్వ ప్రయోజనాలు పొందడం వల్ల నిజమైన పేదలకు అన్యాయం జరుగుతుందని, ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో వ్యవహరించి అర్హులైన పేదలకు సంక్షేమ ఫలాలు అందేలా సహకరించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. సంక్షేమ పథకాల ద్వారా కుటుంబాలపై ఆర్థిక భారం తగ్గించుకోవడంతో పాటు, పిల్లలను ఉన్నత విద్య చదివించి మంచి ఉద్యోగాలు సాధించేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని మంత్రి అన్నారు. పేద కుటుంబాలు శాశ్వతంగా అభివృద్ధి చెందాలంటే విద్య ఒక్కటే ప్రధాన మార్గమని తెలిపారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుంటూనే పిల్లల విద్యకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. పిల్లలు ఉన్నత విద్యను అభ్యసించి మంచి ఉద్యోగాలు సాధించడం ద్వారా పేద కుటుంబాలు ఆర్థికంగా ఉన్నత స్థాయికి ఎదుగుతాయని అన్నారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు చేపడుతోందని మంత్రి తెలిపారు. వీటి ద్వారా పేద కుటుంబాల పిల్లలకు కూడా నాణ్యమైన ఇంగ్లీష్ మీడియం విద్య అందుబాటులోకి వస్తుందని చెప్పారు. జిల్లాలో ఏకలవ్య, కస్తూర్బా, గురుకుల పాఠశాలల ద్వారా పేద, గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తున్నామని అన్నారు . ప్రతి విద్యార్థికి మెరుగైన విద్య అందించి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రకృతి సంపద, పచ్చని అడవులు, ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలు, పరిశ్రమలు, వ్యవసాయ రంగాలకు నిలయంగా ఉందని మంత్రి అన్నారు. జిల్లాలో అన్ని రంగాల్లో అభివృద్ధికి విస్తృత అవకాశాలు ఉన్నాయని, ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను అభివృద్ధిలో ముందంజలో నిలిపేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. జిల్లాలోని ఐదు నియోజకవర్గాల సమగ్ర అభివృద్ధికి ప్రజాప్రతినిధులు సమష్టిగా పనిచేయాలని సూచించారు. కొత్తగూడెం బైపాస్ రోడ్డుకు రూ.420 కోట్లు మంజూరు చేశామని మంత్రి తెలిపారు. ఎయిర్‌పోర్ట్ కోసం గుర్తించిన స్థలాన్ని పరిశీలించేందుకు కేంద్ర మంత్రిని కలిసి ఫిజిబులిటీ రావాలని కోరినట్లు వెల్లడించారు. ఎయిర్‌పోర్ట్ ఏర్పాటుతో జిల్లాలో పారిశ్రామిక, వాణిజ్య, పర్యాటక రంగాల అభివృద్ధికి మరింత అవకాశం ఏర్పడుతుందని అన్నారు. కొత్తగూడెం నుంచి హైదరాబాద్‌కు మరో జాతీయ రహదారిని మంజూరు చేయించామని, దీంతో హైదరాబాద్‌కు తక్కువ సమయంలో చేరుకునే అవకాశం కలుగుతుందని తెలిపారు. జిల్లాలో రవాణా సౌకర్యాలను మరింత మెరుగుపరిచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.

# స్మార్ట్ రేషన్ కార్డులతో పేద కుటుంబాలకు సంక్షేమ పథకాల భరోసా

(మొదటి పేజీ తరువాయి)



రాష్ట్రంలోని పౌరులకు రేషన్ కార్డుల ద్వారా కొత్తగా అదనంగా డిజిటల్ కార్డులను అందజేసి ఎటువంటి ఆహార కొరత లేకుండా ప్రజలకందరికీ అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం చేపట్టామని రాష్ట్రంలో 1.15 కోట్ల కుటుంబాలు ఉండగా 1,06,28,092 కుటుంబాలకు రేషన్ కార్డులు అందిస్తున్నామని, 3.42 కోట్లకు పైగా లబ్ధిదారులకు నెలకు ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున సన్నబియ్యాన్ని ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. మార్కెట్‌లో కిలో సన్నబియ్యం ధర రూ.55 వరకు ఉన్నప్పటికీ పూర్తి ఖర్చును రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తూ పేదలకు ఉచితంగా అందిస్తున్నామని చెప్పారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కొత్త రేషన్ కార్డులు ఇవ్వకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని, సన్నబియ్యం పంపిణీ చేయకుండా దొడ్డు బియ్యం మాత్రమే పంపిణీ చేశారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసి కొత్త లబ్ధిదారులకు ప్రయోజనం కల్పించామని తెలిపారు. రేషన్ కార్డు కేవలం బియ్యం పొందేందుకు మాత్రమే కాకుండా పేద కుటుంబాలకు అన్ని సంక్షేమ పథకాలకు అర్హత కల్పించే ముఖ్యమైన ఆధారమని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంచామని కొత్త రేషన్ కార్డు పొందిన కుటుంబాలు కూడా ఆరోగ్యశ్రీ ప్రయోజనం పొందుతాయని అన్నారు.రేషన్ కార్డుల ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ రూ.500 కే గ్యాస్ సిలిండర్ ఇందిరమ్మ ఇళ్ల వంటి సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందవచ్చని తెలిపారు. ప్రజా ప్రభుత్వం పేదల కోసం పనిచేస్తుందని ప్రభుత్వంలోని ప్రతి రూపాయిని పేద కుటుంబాల జీవన ప్రమాణాలను మెరుగు పరిచేందుకు వినియోగిస్తున్నామని చెప్పారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని ఇప్పటివరకు ఆర్టీసీకి రూ.10,700 కోట్లు చెల్లించామని తెలిపారు. మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు అందిస్తున్నామని గురుకుల విద్యార్థుల డైట్ ఛార్జీలను 40 శాతం, కాస్మోటిక్ ఛార్జీలను 200 శాతం పెంచామని చెప్పారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో రూ.200 కోట్ల వ్యయంతో అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను నిర్మిస్తున్నామని ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మహిళలకు ఇందిరమ్మ చీరలు పేద కుటుంబాలకు ఇళ్ల నిర్మాణం కోసం రూ.5 లక్షల ఆర్థిక సాయం అందిస్తున్నామని పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో 62 వేల కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసి సుమారు 2 లక్షల మందికి ప్రయోజనం కల్పించామని తెలిపారు. జిల్లాలో మొత్తం 4,72,267 రేషన్ కార్డులు ఉన్నాయని చెప్పారు. సన్నబియ్యం పంపిణీ విజయవంతంగా కొనసాగుతోందని ప్రస్తుతం ప్రతి కుటుంబానికి నెలకు సుమారు రూ.2,500 నుంచి రూ.3,000 వరకు ఆదా అవుతోందన్నారు. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా బియ్యం పంపిణీ మరింత పారదర్శకంగా సమర్థవంతంగా జరుగుతుందని పేర్కొన్నారు.అనంతరం నియోజకవర్గాల వారీగా లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను ఉప ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్ సంబంధిత అధికారులు ప్రజా ప్రతినిధులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



## శంకర్‌పల్లి ఉర్దూ పాఠశాలలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి:** మున్సిపాలిటీ పరిధిలోని అయ్యపరెడ్డిగూడ ప్రాథమిక పాఠశాల, ఎంపీహెచ్‌ఎస్ ఉర్దూ మాధ్యమ పాఠశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నందమూరి జానకిరామ్ ట్రస్ట్ చైర్మన్ నందమూరి దీపిక జానకిరామ్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అయ్యపరెడ్డిగూడ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సదాలక్ష్మి పాఠశాలలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలను దీపిక జానకిరామ్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన దీపిక జానకిరామ్ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. విద్యార్థులు దేశభక్తి, క్రమశిక్షణతో ముందుకు సాగాలని సూచించారు. అదేవిధంగా ఉర్దూ మాధ్యమ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నౌషీన్ సుల్తానా పాఠశాల అభివృద్ధికి సహకరించాలని కోరగా, 2026--27 విద్యా సంవత్సరానికి ఎనిమిదో తరగతి నుంచి తొమ్మిదో తరగతికి అనుమతి లభించినందుకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు తనవంతు సహాయం అందిస్తానని దీపిక హామీ ఇచ్చారు. అయ్యపరెడ్డిగూడ పాఠశాలలోని 100 మంది, ఉర్దూ మాధ్యమ పాఠశాలలోని 150 మంది విద్యార్థులకు దీపిక జానకిరామ్ స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం.డి. తాహేర్ అలీ, సునీత, అర్షియా, పాఠశాల శ్రేయోభిలాషులు మహేష్, సాలెహ, శైనాజ్, రజిత, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎస్.ఆర్. డిజీ స్కూల్ లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు......

**మాదాపూర్ క్రైమ్ మిర్రర్ :** ఎస్.ఆర్. డిజీ స్కూల్ లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను దేశభక్తి ఉత్సాహంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అరుణ రెడ్డి డీ. జీ.ఎం. హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులు దేశభక్తి గీతాలు, డ్యాన్స్‌లు, ప్రసంగాలతో అందరినీ ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా గిర్వాణి జోనల్ ఇంచార్జి, అర్చన ప్రిన్సిపాల్ , గ్రామజీ ఏ. జీ. ఎం.లు మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను గుర్తు చేసుకున్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి దేశానికి మంచి పౌరులుగా ఎదగాలని సూచించారు. వేడుకల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అతిథులు బహుమతులు అందజేశారు. చివరగా జాతీయ గీతంతో కార్యక్రమం ముగిసింది. ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# సూరారంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు..!!

- కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు చల్ల రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ పతాక ఆవిష్కరణ
- దేశభక్తిని చాటుకున్న విద్యార్థులు, గ్రామస్తులు
- స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్న నాయకులు

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం సూరారం గ్రామంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ సూరారం గ్రామశాఖ అధ్యక్షులు చల్ల రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు, విద్యార్థులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై దేశభక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జెండాకు గౌరవ వందనం సమర్పించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపిస్తూ దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగాలు చేసిన మహనీయులను స్మరించుకున్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛా వాతావరణంలో జీవిస్తున్నామని నాయకులు పేర్కొన్నారు. దేశభక్తి, ఐక్యత, ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగాలి అని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు. గ్రామ అభివృద్ధితో పాటు విద్యార్థులు విద్యలో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. యువత దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలని, ప్రజల మధ్య ఐక్యతను మరింత బలోపేతం



చేయాలని సూచించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు చల్ల రమేష్ రెడ్డి మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని దేశ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని అన్నారు. గ్రామంలో ప్రజల సమస్యల పరిష్కారం, అభివృద్ధి కార్యక్రమాల కోసం అందరినీ కలుపుకొని ముందుకు సాగుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, గ్రామశాఖ నాయకులు, కార్యకర్తలు, యువకులు, మహిళలు, విద్యార్థులు, గ్రామ పెద్దలు, అభిమానులు, గ్రామస్తులు పాల్గొన్నారు. వేడుకల అనంతరం ఒకరికొకరు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. దీంతో సూరారం గ్రామంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు దేశభక్తి, ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా ముగిశాయి.

# ఆకుల శివ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ..!!

- సూరారంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు
- అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు
- వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం సూరారం గ్రామంలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు ఆకుల శివ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి జెండాకు గౌరవ వందనం సమర్పించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపిస్తూ దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయులను స్మరించుకున్నారు. జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం గ్రామంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అంబేద్కర్ దేశానికి అందించిన సేవలను, రాజ్యాంగ నిర్మాణంలో ఆయన పోషించిన కీలక పాత్రను ఈ సందర్భంగా నాయకులు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు, యువకులు, గ్రామ పెద్దలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గ్రామంలో దేశభక్తి, ఐక్యతను చాటేలా కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది.



ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవడంతో పాటు, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడుకుంటూ, సమాజంలోని అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామ ప్రజలు, యువత, విద్యార్థులు దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని, గ్రామ అభివృద్ధికి అందరూ ఐక్యంగా కృషి చేయాలని నాయకులు ఆకాంక్షించారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు ఒకరికొకరు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

# దేశభక్తి, సమానత్వం, సేవా స్ఫూర్తితో ఐసీఎఫ్ఏఐలో స్వాతంత్ర్య వేడుకలు

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి:** హైదరాబాద్‌లోని ఐసీఎఫ్ఏఐ ఉన్నత విద్యా సంస్థలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సంస్థ ఉపకులపతి డా. ఎ. వినయ్ కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొని స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. విద్యార్థులు దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. మహిళా సాధికారత, సమానత్వాన్ని చాటిచెప్పేలా మహిళల క్రికెట్ పోటీని నిర్వహించారు. మహిళా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అదేవిధంగా సంస్థకు చెందిన విద్యార్థులు గోపులారం, దొంతనపల్లి గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలు, పంచాయతీ కార్యాలయాల్లో నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్నారు. చిన్నారులతో కలిసి దేశభక్తి గీతాలు ఆలపించి, ఆటలు నిర్వహించారు. వారికి మిఠాయిలు, రాతపుస్తకాలు, జాతీయ పతాకాలను పంపిణీ చేశారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విద్యార్థుల్లో దేశభక్తితో పాటు సామాజిక బాధ్యత, సేవా భావం, సమానత్వం, ఐక్యత వంటి విలువలను పెంపొందించడమే లక్ష్యంగా కార్యక్రమాలను నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. వేడుకలు ఉత్సాహభరితంగా కొనసాగాయి.



# ప్రతి విద్యార్థి ఛత్రపతి, నేతాజీ, భగత్ సింగ్ ల మారినరోజే మనకు నిజమైన స్వాతంత్రం

**సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు ఆర్. నరేష్ కుమార్**

**డిగ్రీ చేసి చెత్తను తీసుకెళ్ళే అశోక్ ని సన్మానించిన సేవా ఫౌండేషన్**

**శంకర్ పల్లి మున్సిపల్**







**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి:** భారత జెండా రెపరెపల కోసం ప్రాణాన్ని ఇచ్చిన దేశభక్తుల చరిత్రను నేటి యువతీ, యువకులు ఆదర్శంగా తీసుకున్నారోజే మనకు నిజమైన స్వాతంత్రమని శంకర్పల్లి సేవా ఫౌండేషన్ అధ్యక్షులు, భాజపా ఎండోమెంట్ సేల్ ధార్మిక రంగారెడ్డి రూరల్ జాయింట్ కన్వీనర్ ఆర్ నరేష్ కుమార్ (సతీష్ కుమార్) పిలుపునిచ్చారు. 80వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా శనివారం నాడు శంకర్పల్లి లోని సేవా ఫౌండేషన్ కార్యాలయం వద్ద ఘనంగా జాతీయ పథకాన్ని ఆర్ నేష్ కుమార్ గారు ఎగరవేయడం జరిగింది . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లూరి, నేతాజీ సుభాష్ చంద్రబోస్, ఝాన్సీ రుద్రమదేవి, త్యాగాలతో మనకు స్వాతంత్రం లభించిందని అలాంటి వారి సేవలను ఎప్పటికీ కూడా మనం మర్చిపోవద్దు అని తెలిపారు. దేశం అంటే మట్టికాదో దేశం అంటే మనుషులు అన్నా నిజాన్ని ప్రతి ఒక్కరూ గమనించాల్సిన అవసరం ఉంది. జై జవాన్ జై కిసాన్ అనే నినాదం ప్రతి ఒక్క భారతీయుడు అనుక్షణం మననం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఎందుకంటే భారత సరిహద్దుల్లో జవాన్ మనల్ని రక్షిస్తాడు. ఆ జవాన్ కడుపు నిండడానికి రైతు శ్రమిస్తాడు. కాబట్టి లాల్ బహదూర్ శాస్త్రి గారు మన దేశానికి అందించిన గొప్ప నినాదం అని తెలిపారు. అది ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులు బాగా చదువుకొని ఒక రుద్రమదేవిలా, ఒక ఛత్రపతి శివాజీల, ఒక అల్లూరి, ఒక భగత్, ఒక నేతాజీలు మారి ఈ సమాజాన్ని బాగు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సేవా ఫౌండేషన్ జనరల్ సెక్రటరీ వేనేంద్ర , ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ ఎం నాగమణి మాజీ వార్డ్ మెంబర్ టీచర్ కళావతి శేఖర్ వెంకటేష్, శేఖర్, మురళి కృష్ణా, శివ శంకర్, రామ్ లక్ష్మణ్, కార్తీక్, మధు, రాంపల్, జంగయ్య, రాములు గౌడ్ నరసింహ మూర్తి, విద్యార్థిని, విద్యార్థులు, కాలానివాసులు, సేవా ఫౌండేషన్ అభిమానులు, అనంతరం డిగ్రీ చదువుకొన్న అశోక్ అనే యువకుడు బ్రతుకుదెరువు కోసం ఇంటింటికి వెళ్లి చెత్తను తీసుకోని కూలిగ పని చేస్తున్న అశోక్ ను జెండా పండుగరోజు సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు ఆర్. నరేష్ కుమార్ శాలువా కప్పి గౌరవించారు.

# మంత్రి శ్రీధర్ బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు: చల్ల మహేష్ రెడ్డి

**- కటకం అశోక్ నియామకంపై చల్ల మహేష్ రెడ్డి హర్షం**

**- అశోక్ నాయకత్వంలో కాంగ్రెస్ మరింత బలోపేతం: చల్ల మహేష్ రెడ్డి**




**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా కటకం అశోక్ నియమితులయ్యారు. పార్టీ అధిష్ఠానం ఆయనకు మండల స్థాయి కీలక బాధ్యతలను అప్పగించడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అశోక్ నియామకం ద్వారా మహాదేవపూర్ మండలంలో పార్టీ కార్యకలాపాలు మరింత చురుగ్గా సాగుతాయని కాంగ్రెస్ శ్రేణులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా కటకం అశోక్ను నియమించడంలో సహకరించిన రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సూరారం వార్డు సభ్యులు చల్ల మహేష్ రెడ్డి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ నాయకత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ అశోక్ మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తారని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, గ్రామస్థాయిలో పార్టీని మరింత పటిష్టం చేసేందుకు అశోక్ కృషి చేయాలని మహేష్ రెడ్డి ఆకాంక్షించారు. ప్రతి గ్రామంలో పార్టీ నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ప్రజా సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.

# పదో తరగతి విద్యార్థులకు శంకర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అధ్యక్షులు వెంకట్ రెడ్డి ఆర్థిక సహాయం

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి:** పొద్దుటూరు గ్రామంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించారు. అనంతరం గత విద్యా సంవత్సరంలో పదో తరగతిలో ఉత్తీర్ణత సాధించిన 15 మంది విద్యార్థులకు పై చదువుల కోసం శంకర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, పొద్దుటూరు గ్రామ మాజీ ఎంపీటీసీ బోలారం వెంకట్ రెడ్డి ఆర్థిక సహాయం అందించారు. ఒక్కో విద్యార్థికి రూ.10 వేల చొప్పున మొత్తం రూ.1.50 లక్షల ఆర్థిక సహాయాన్ని అందించారు. విద్యార్థులు తమ ఉన్నత చదువులను కొనసాగించేందుకు ఈ ఆర్థిక సహాయం ఉపయోగపడుతుందని వెంకట్ రెడ్డి తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా పదో తరగతిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. గ్రామంలోని విద్యార్థులు ఉన్నత చదువులు చదివి మంచి భవిష్యత్తును ఏర్పరుచుకోవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులను చదువుపై ప్రోత్సహిస్తూ వెంకట్ రెడ్డి చేస్తున్న సహాయాన్ని గ్రామస్థులు అభినందించారు. విద్యార్థులకు ఆర్థికంగా అండగా నిలుస్తూ వారి ఉన్నత విద్యకు తోడ్పడటం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బండ లక్ష్మీ నర్సింహ, ఉపసర్పంచ్ కవేలి గోవర్ధన్ రెడ్డి, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# సంస్థాన్ లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.

**జాతీయ పతాకని ఆవిష్కరించిన**

**సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి**



**సంస్థాన్ నారాయణపురం, ఆగష్టు 15(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి, పాలకవర్గం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలకు గ్రామస్తులు, విద్యార్థులు. పెద్ద సంఖ్యలో హాజరై దేశభక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జెండాకు గౌరవ వందనం సమర్పించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపిస్తూ దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగాలు చేసిన మహనీయులను స్మరించుకున్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛా వాతావరణంలో జీవిస్తున్నామని నాయకులు పేర్కొన్నారు. దేశభక్తి, ఐక్యత, ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగాలి అని ఈ సందర్భంగా సర్పంచ్ పిలుపునిచ్చారు. ఈ యొక్క కార్యక్రమంలో ఉప సర్పంచ్ పల్లె మల్లారెడ్డి, పాలకవర్గం సభ్యులు, కార్యదర్శి సిహెచ్ నవీన్ కుమార్, గ్రామస్తులు,యువకులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ సేవా అవార్డు అందుకున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** కల్వకుర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ గా విధులు నిర్వహిస్తున్న శ్రీపాద శార్వాణి సేవలను గుర్తించిన ప్రభుత్వం జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రభుత్వ ఉద్యోగి అవార్డు అందుకున్నారు. జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్లో శనివారం జరిగిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, ఎంపీ డాక్టర్ మల్లు రవి, జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, ఎస్పీ సంగ్రామ్ సింగ్ పాటిల్, అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని అందుకున్నారు . కల్వకుర్తి ప్రిన్సిపల్ గా వచ్చిన తర్వాత విద్యార్థినీ విద్యార్థులకు ప్రత్యేక యూనిఫామ్, దాతల సహకారంతో కళాశాల అభివృద్ధికి నిరంతరం కృషి చేశారు. వారి సేవలను గుర్తించి 2026 సంవత్సరంలో ప్రభుత్వం జిల్లా స్థాయిలో ఉత్తమ అవార్డును అందుకోవడం పట్ల ఉపాధ్యాయులు, బంధువులు, విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.



## శానిటేషన్ కార్మికులకు గౌరవం: జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన నర్సింగరావు



**నిజాంపేట్ ఆగస్టు 15 (క్రైమ్ మిర్రర్):** స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని ప్రగతినగర్ చందు లేఅవుట్ జెండా సర్కిల్ వద్ద శనివారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ శానిటేషన్ సూపర్‌వైజర్ మేకల నర్సింగరావు పాల్గొని మువ్వన్నెల జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నర్సింగరావు మాట్లాడుతూ.. తనకు జాతీయ జెండాను ఎగురవేసే అరుదైన గౌరవాన్ని, అవకాశాన్ని కల్పించిన రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శరత్ రెడ్డి, గోవిందరావుతో పాటు కాలనీవాసులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ గౌరవం కేవలం తనకు మాత్రమే కాకుండా, నిరంతరం శ్రమిస్తున్న శానిటేషన్ కార్మికులందరికీ దక్కిన గొప్ప గుర్తింపుగా భావిస్తున్నానని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం కాలనీ సభ్యులు శానిటేషన్ కార్మికులను, సూపర్‌వైజర్ నర్సింగరావును శాలువాలతో ఘనంగా సత్కరించి, స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు, శానిటేషన్ సిబ్బంది, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎందరో మహనీయుల త్యాగలఫలమే ఈ స్వాతంత్ర దినం.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉచిత విద్య, వైద్యంపై దృష్టి సారించాలి.

తెలంగాణ ప్రజాశక్తి పార్టీ అధినేత -దొడ్ల వెంకటేశ్,

**సదాశివపేట, ఆగష్టు 15(క్రైమ్ మిర్రర్):** 80వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ ప్రజాశక్తి పార్టీ అధ్యక్షులు దొడ్ల వెంకటేశ్ జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగఫలమే మన అనుభవిస్తున్న స్వాతంత్రం అని, మహనీయులను ప్రతిరోజు స్మరించుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరి పైన ఉందని ఆయన అన్నారు. స్వాతంత్రం కోసం తమ ప్రాణాలు సైతం లెక్కచేయకుండా పోరాడిన మహనీయుల ఆశయాల దృష్టిలో పెట్టుకొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉచిత విద్య వైద్యంపై దృష్టి సారించాలని ఉచిత హామీలు ఇచ్చి ప్రజలను సోమరులను చేసి దేశాన్ని స్తంభింప చేయొద్దని ఆయన అన్నారు. అనంతరం ప్యాట శివకుమార్ మాట్లాడుతూ... రెండువందల సంవత్సర బానిస సంకెళ్లను తెంపి ఆంగ్లేయులను తరిమికొట్టి మనకు స్వతంత్రాన్ని తెచ్చిపెట్టిన మహనీయుల త్యాగాలను మర్చిపోవద్దని, యువకులు,విద్యావంతులు మహనీయుల అడుగుజాడల్లో నడవాలని,దేశ అభివృద్ధిలో భాగంగా ముందుకు రావాలనీ ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టిజిఎఫ్ జిల్లా నాయకులు నవీన్,మాజీ సర్పంచ్ విఠల్, మాజీ ఎంపిటిసి నాగేష్ లు జాతీయ జెండా ఆవిష్కరణలో పాల్గొని వందనం చేశారు. ఈ కార్యక్రమంలో అశోక్,రాజు,మహిపాల్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



# యరుగండ్లపల్లిలో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు.

- స్వాతంత్ర్య వేడుకల్లో ప్రతిభకు ఘన సత్కారం
- దేశభక్తి స్ఫూర్తితో.. విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు
- ప్రతిభను ప్రోత్సహించడమే లక్ష్యం.. సంతోష్ యాదవ్ ప్రత్యేక చొరవ



**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా యరగండ్లపల్లి గ్రామంలో, జండా పండగను ఘనంగా నిర్వహించుకున్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా, పోరాడిన మహనీయులను స్మరించుకుంటూ, గ్రామ సర్పంచ్ వల్లంల సంతోష్ యాదవ్ ఆధ్వర్యంలో, స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం, విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించేలా ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టడం విశేషంగా నిలిచింది. ముందుగా యరగండ్లపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద, సర్పంచ్ వల్లంల సంతోష్ యాదవ్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం యరగండ్లపల్లి హైస్కూల్‌లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని, జాతీయ జెండాను ఆవిష్కరనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజల సమక్షంలో ఆయన స్వాతంత్ర్య దినోత్సవ ప్రాధాన్యతను వివరించారు.

### ఎన్నో త్యాగాల ఫలితమే స్వాతంత్ర్యం

దేశానికి స్వాతంత్ర్యం ఒక్కరోజులో వచ్చినది కాదని, దశాబ్దాల పాటు సాగిన పోరాటం, ఎన్నో త్యాగాలు, మరెన్నో కుటుంబాల కన్నీటి ఫలితంగానే, స్వేచ్ఛా భారతం ఆవిర్భవించిందని సర్పంచ్ సంతోష్ యాదవ్ అన్నారు. బ్రిటిష్ పాలనలో భారతీయులు అనేక రకాల అణచివేతలను ఎదుర్కొన్నారని, దేశ ప్రజల్లో స్వాతంత్ర్య కాంక్షను రగిలించిన, మహనీయుల పోరాటాలను నేటి తరం ఎప్పటికీ మరచిపోకూడదన్నారు. మహాత్మా గాంధీ అహింసా మార్గంలో ప్రజలను ఏకతాటిపైకి తీసుకువచ్చిన తీరు, భగత్‌సింగ్, సుభాష్ చంద్రబోస్, అల్లూరి సీతారామరాజు, కొమరం భీమ్ వంటి అనేక మంది వీరుల త్యాగాలు, ఉద్యమకారుల పోరాట స్ఫూర్తి, భారత స్వాతంత్ర్య చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయని ఆయన వివరించినట్లు తెలిపారు. స్వాతంత్ర్యం అంటే కేవలం బ్రిటిష్ పాలన నుంచి విముక్తి మాత్రమే కాదని, ప్రతి పౌరుడు తన బాధ్యతను గుర్తించి దేశాభివృద్ధిలో భాగస్వామి కావడమే నిజమైన స్వాతంత్ర్య స్ఫూర్తి అని పేర్కొన్నారు.

### విద్యే దేశ భవిష్యత్తుకు బలమైన పునాది

దేశ భవిష్యత్తు నేటి విద్యార్థుల చేతుల్లోనే ఉందని సర్పంచ్ సంతోష్ యాదవ్ అన్నారు. విద్యార్థులు చదువులో రాణించడంతో పాటు క్రమశిక్షణ, దేశభక్తి, సామాజిక బాధ్యత, సేవాభావాన్ని అలవర్చుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభకు కొదవ లేదని, సరైన ప్రోత్సాహం లభిస్తే పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు కూడా ఉన్నత స్థాయికి ఎదగగలరని అన్నారు. ఈ ఆలోచనలో భాగంగానే మండల స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన, విద్యార్థులను ప్రోత్సహించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మండలంలో ప్రథమ ర్యాంకు సాధించిన హైస్కూల్ విద్యార్థికి 10 వేల నగదు బహుమతి, ద్వితీయ ర్యాంకు సాధించిన విద్యార్థికి 5 వేల నగదు బహుమతి అందజేశారు. విద్యార్థుల కృషిని అభినందిస్తూ వారిని ఘనంగా సత్కరించారు. విద్యార్థుల్లో పోటీ తత్వం పెంచడంతో పాటు, చదువుపై మరింత ఆసక్తి కలిగించాలనే ఉద్దేశంతో, ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తానని సర్పంచ్ సంతోష్ యాదవ్ ప్రకటించారు. ప్రతి సంవత్సరం ఉత్తమ ప్రతిభ కనబరిచే విద్యార్థులను గుర్తించి, తన వంతు నగదు ప్రోత్సాహకాలు అందిస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలోని విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని కష్టపడి చదివి తల్లిదండ్రులకు, పాఠశాలకు, గ్రామానికి, దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని కేవలం జెండా ఎగురవేసే కార్యక్రమంగా కాకుండా, దేశం కోసం త్యాగాలు చేసిన మహనీయులను స్మరించుకునే రోజుగా, మన బాధ్యతలను గుర్తుచేసుకునే రోజుగా, మహనీయులు డాక్టర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని, గౌరవిస్తూ నడుచుకోవాలని అన్నారు. యువతలో దేశభక్తి, విద్యపై ఆసక్తి, సేవా భావం పెంపొందించడమే నిజమైన స్వాతంత్ర్య వేడుకలకు అర్థమని అన్నారు. యరగండ్లపల్లి గ్రామాభివృద్ధిలో భాగంగా మౌలిక వసతులతో పాటు, విద్యకు కూడా ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని సర్పంచ్ పేర్కొన్నారు. విద్యార్థుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం ద్వారా, గ్రామం నుంచి భవిష్యత్తులో మరింత మంది ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఒక విద్యార్థిని ప్రోత్సహించడం అంటే ఒక్క కుటుంబాన్నే కాదు.. ఒక తరం భవిష్యత్తును ప్రోత్సహించడమేనని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది, గ్రామ పెద్దలు, విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. జాతీయ గీతాలాపన, స్వాతంత్ర్య సమరయోధుల స్మరణతో కార్యక్రమం దేశభక్తి వాతావరణంలో ఘనంగా ముగిసింది.

# మునుగోడు అంబేద్కర్ సంఘం ఆధ్వర్యములో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




**మునుగోడు క్రైమ్ మిర్రర్ ఆగస్టు 15 :** మునుగోడు మండల కేంద్రంలోని చౌరస్తాలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా భారతరత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి సంఘం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.సంఘం అధ్యక్షులు పెరుమాండ్ల ప్రణయ్ కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.భారతదేశ అభివృద్ధికి పాటు పడాలని కోరారు.ఈ కార్యక్రమంలో గౌరవ సభ్యులు గోలి చెన్నకేశవులు, ముచ్చపోతుల నరసింహ, గోలి మారయ్య , పెరుమాళ్ల ప్రమోద్, ముచ్చపోతుల శ్రీనివాస్, పెరుమాండ్ల రామలింగయ్య, పెరుమాండ్ల లక్ష్మయ్య, ముచ్చపోతుల బాలరాజు, నీరుడు సైదులు,బొల్లు సైదులు, ఈద శరత్ బాబు పాల్గొన్నారు.

# పర్వేద ఉన్నత పాఠశాలలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**గత విద్యా సంవత్సరంలో పదో తరగతిలో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులను అభినందిస్తూ వారికి వరుసగా రూ.10 వేల, రూ.5 వేల నగదు బహుమతులను అందజేత**

**భవిష్యత్తులో పదో తరగతిలో 10/10 సాధించే విద్యార్థులకు కూడా ఇదే విధంగా నగదు బహుమతులు అందజేస్తామని**

**పర్వేద సర్పంచ్ సురేందర్ గౌడ్**



**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి:** పర్వేద గ్రామంలోని ఉన్నత పాఠశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ ఎన్మతల సురేందర్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి స్ఫూర్తిదాయకంగా ప్రసంగించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సురేందర్ గౌడ్ మాట్లాడుతూ ఎందరో స్వాతంత్ర్య సమరయోధులు చేసిన త్యాగాల ఫలితంగానే మనకు స్వాతంత్ర్యం లభించిందని, వారి త్యాగాలను ప్రతి ఒక్కరూ గుర్తు చేసుకోవాలని అన్నారు. విద్యార్థులను పలు ప్రశ్నలు అడుగుతూ వారిలో చైతన్యం కలిగించారు. జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలంటే విద్య ఎంతో ముఖ్యమని వివరించారు. గత విద్యా సంవత్సరంలో పదో తరగతిలో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులను అభినందిస్తూ వారికి వరుసగా రూ.10 వేల, రూ.5 వేల నగదు బహుమతులను అందజేశారు. భవిష్యత్తులో పదో తరగతిలో 10/10 సాధించే విద్యార్థులకు కూడా ఇదే విధంగా నగదు బహుమతులు అందజేస్తామని మరోసారి స్పష్టం చేశారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సర్పంచ్ సూచించారు. ముఖ్యంగా దేశంలో గంజాయి వంటి మత్తు పదార్థాల ప్రభావం పెరుగుతున్న నేపథ్యంలో విద్యార్థులు వాటికి ఆకర్షితులు కాకుండా తమ భవిష్యత్తుపై దృష్టి పెట్టాలని హెచ్చరించారు. చదువు ద్వారా సాధించగల విజయాలను వివరిస్తూ సుందర్ పిచాయ్ ఉదాహరణను విద్యార్థులకు వివరించారు. తమిళనాడులో సాధారణ కుటుంబం నుంచి వచ్చిన సుందర్ పిచాయ్ చదువు, ప్రతిభతో ప్రపంచ ప్రఖ్యాత సంస్థ అయిన గూగుల్‌కు సీఈఓ స్థాయికి ఎదిగారని తెలిపారు. అటువంటి స్థాయికి ఎదగడానికి చదువే ప్రధాన కారణమని అన్నారు. ఒక కూలీ కొడుకు ఐఏఎస్ అధికారి కావచ్చు, ఒక రిక్షా కార్మికుడి కొడుకు ఐపీఎస్ అధికారి కావచ్చు.. ఇవన్నీ చదువు ద్వారా సాధ్యమేనని విద్యార్థులకు స్ఫూర్తినిచ్చారు. తాము చదివిన చదువు వ్యక్తిగత అభివృద్ధికే కాకుండా గ్రామానికి, సమాజానికి, దేశానికి ఉపయోగపడేలా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. దేశభక్తి గీతాలు, నృత్యాలు, వివిధ సాంస్కృతిక ప్రదర్శనలతో పాఠశాల ఆవరణ సందడిగా మారింది. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొని స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

# ఉత్తమ సేవలకు గుర్తింపు



క్రైమ్ కానిస్టేబుల్ చిరంజీవికి ప్రశంసా పత్రం

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని నాగర్‌కర్నూల్ జిల్లా ఎస్పీ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో కల్వకుర్తి పోలీస్ స్టేషన్‌కు చెందిన క్రైమ్ కానిస్టేబుల్ చిరంజీవిని ఘనంగా అభినందించారు. విధుల నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచి, పోలీస్ శాఖకు విశిష్ట సేవలు అందించినందుకు ఆయనకు జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా చిరంజీవి సేవలను అధికారులు అభినందించారు. తన విధుల పట్ల అంకితభావంతో పనిచేసి ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు ప్రశంసా పత్రం అందుకోవడం పట్ల కల్వకుర్తి పోలీస్ స్టేషన్ సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తితో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు.

# మియాపూర్ లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**మియాపూర్ క్రైమ్ మిర్రర్ :** మియాపూర్ డివిజన్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మియాపూర్ డివిజన్ పరిధిలోని మక్త మహబూబ్‌పేట్‌లో జాతీయ జెండాను శ్రీ రవికుమార్ యాదవ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం గుండె గణేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయ జెండాకు వందనం చేసి దేశభక్తిని చాటుకున్నారు.

# వృద్ధాశ్రమంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**పాల్గొన్న ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి**



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** వృద్ధాప్యంలో ఉన్న వారికి అండగా నిలిచి, ప్రేమానురాగాలతో సేవలు అందించడం గొప్ప మానవతా సేవ అని కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. జీవితాంతం కుటుంబం కోసం శ్రమించిన పెద్దలకు వృద్ధాప్యంలో తోడుగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. వృద్ధులను గౌరవించే సమాజమే నిజమైన అభివృద్ధి సాధించిన సమాజమని అన్నారు. కల్వకుర్తి పట్టణంలోని డీడబ్ల్యూఓ, ప్రజల భాగస్వామ్య సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వృద్ధాశ్రమంలో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వృద్ధాశ్రమ నిర్వాహకులు పెరుమాళ్ళ వెంకటయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వృద్ధాశ్రమంలోని వృద్ధులకు పండ్లు పంపిణీ చేసి, వారితో ఆప్యాయంగా మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. "వృద్ధులు మనకు భారమేమీ కాదనీ,వారు మన కుటుంబానికి, సమాజానికి అనుభవ సంపదనీ పేర్కొన్నారు. వృద్ధులను గౌరవించి, ప్రేమతో చూసుకోవడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. వృద్ధాశ్రమంలో వృద్ధులకు కుటుంబ వాతావరణాన్ని కల్పిస్తూ, వారి అవసరాలను చూసుకుంటున్న నిర్వాహకులు, సిబ్బంది చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వృద్ధులతో కలిసి వేడుకల్లో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని ఎమ్మెల్యే తెలిపారు. వృద్ధుల ముఖాల్లో చిరునవ్వు చూడటమే గొప్ప సంతృప్తి అని, వారికి అవసరమైన సహకారం అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం వృద్ధాశ్రమ నిర్వాహకులు పెరుమాళ్ళ వెంకటయ్యను ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి శాలువాతో సత్కరించి అభినందించారు. వృద్ధుల సంక్షేమం కోసం నిరంతరం సేవలందిస్తున్న వెంకటయ్య కృషిని కొనియాడారు. కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యులు ఠాకూర్ బాలాజీ సింగ్, కల్వకుర్తి మాజీ సర్పంచి బృంగి ఆనంద్ కుమార్, డీసీసీ అధికార ప్రతినిధి చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితి విజయ్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బాల్ రెడ్డి, వెల్దండ మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పసుల రమాకాంత్ రెడ్డి, కౌన్సిలర్ రాజేష్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు పుస్తకాల రాహుల్, నాయకులు పడకండి వెంకటేష్, దున్న సురేష్, వృద్ధాశ్రమ కో-ఆర్డినేటర్ బి. పద్మ, యోగా టీచర్ సునంద, వృద్ధాశ్రమ సిబ్బంది, వృద్ధులు, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వాల్మీకి బోయల కోసం కేటాయించిన స్థలంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** హైదరాబాద్‌లోని ఉప్పల్‌లో వాల్మీకి బోయల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన ఒక ఎకరం స్థలంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర వాల్మీకి బోయ కార్పొరేషన్ వైస్ చైర్మన్ బోయ నగేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వాల్మీకి బోయ సంఘం నాయకులు, పెద్దలతో కలిసి ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుల త్యాగాలను బోయ నగేష్ స్మరించుకున్నారు. సమాజ ఐక్యతతో ముందుకు సాగుతూ వాల్మీకి బోయ సమాజ అభివృద్ధి, సంక్షేమం, విద్య, ఉపాధి రంగాల్లో మరింత పురోగతి సాధించేలా ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా కృషి చేయాలని బోయ నగేష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ తలకొండపల్లి మాజీ మండల అధ్యక్షుడు గుజ్జుల మహేష్‌తో పాటు వాల్మీకి బోయ సంఘం నాయకులు, పెద్దలు, సభ్యులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఘనంగా 80 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు



**సంస్థాన్ నారాయణపురం, ఆగష్టు 15(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం లో పద్మశాలి యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు విడం సాయి కిషోర్ నేత జెండా ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి గర్దాస్ రాఘవేంద్ర, కోశాధికారి సంగిశెట్టి నరేష్, ఏలే నరసింహ, మాజీ యువజన సంఘం అధ్యక్షులు, వంగరి రఘుపతి, సూరపల్లి శివాజీ, 4వ వార్డ్ నెంబర్, సూరపల్లి వెంకటేష్,విడం జనార్ధన్ సూరపల్లి రాములు సోలాపురం నారాయణ, రిపోర్టర్ సంగిశెట్టి ధనంజయ, రాపోలు కృష్ణస్వామి, విడం వినోద్ కుమార్, ఏలే అశోక్, దోర్నాల కృష్ణ బాబు, హై స్కూల్ టీచర్స్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



ఉత్తమ లైన్ మెన్ గా ఈరోజు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, కలెక్టర్ చేతులు మీదుగా అవార్డు అందుకున్న మిత్రుడు యం.డి షరీఫ్ పాషాకు శుభాకాంక్షలు..

## చిన్నకాపర్తిలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**బియ్యమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జెండావిష్కరణ విద్యార్థులకు ప్లేట్లు, టిఫిన్ బాక్సుల పంపిణీ**



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామం 1వ వార్డులో ఫాతిమా జహంగీర్ ఇంటి వద్ద బియ్యమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం 9 గంటలకు వార్డు సభ్యురాలు ఫాతిమా బేగం జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 1947 ఆగస్టు 15న బ్రిటిష్ పాలన నుంచి భారతదేశానికి స్వాతంత్ర్యం లభించిందని, అప్పటి నుంచి ప్రతి సంవత్సరం స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్నామని తెలిపారు. కులమతాలకు అతీతంగా ప్రజలంతా ఐక్యంగా ఉండి దేశం, జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని, రైతులు బాగుండాలని, సమృద్ధిగా వర్షాలు కురవాలని ఆకాంక్షించారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, ఎస్సీ కాలనీ పాఠశాలల్లో సుమారు రూ.20 వేల విలువైన భోజన ప్లేట్లు, టిఫిన్ బాక్సులు విద్యార్థులకు అందజేశారు. అలాగే ఆటల పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఎంఈఓ సైదా నాయక్, అశోక్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు, రఘు, మామిడి రాములు, మామిడి విష్ణు, మామిడి గణేష్, మామిడి వెంకన్న, పాకాల బాలస్వామి, మామిడి స్వామి, మహమ్మద్ ఆసిఫ్, మహమ్మద్ అజీం, మహమ్మద్ ఇమ్ము, రాజశేఖర్, సర్పంచ్ ఆవుల సుందరయ్య, స్వామి, బొమ్మ యాదయ్య, ఉపసర్పంచ్ లావణ్య రఘు, మున్నావు తదితరులు పాల్గొన్నారు.

## శిల్పారామంలో స్వాతంత్ర్య వేడుకలు.

**మాదాపూర్ క్రైమ్ మిర్రర్ :** శిల్పారామం మాదాపూర్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఉదయం శిల్పారామం జనరల్ మేనేజర్ వెంకటేశ్వర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శిల్పారామం సిబ్బంది అందరూ దేశభక్తి ఉత్సాహంతో పాల్గొన్నారు. సాయంత్రం యాంపి థియేటర్‌లో సాంస్కృతిక కార్యక్రమాలు కనుల పండుగగా సాగాయి. కుమారి దివ్య పాఠక్ బృందం భరతనాట్యం, దేబశ్రీ పట్నాయక్ బృందం ఒడిస్సి, అంబరీష్ లాహంకార్ బృందం "డోల్ తాషా" ప్రదర్శనలతో ప్రేక్షకులను అలరించారు.



## జీఎం కార్యాలయంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**మందమర్రి టౌన్ ఆగస్టు 15 క్రైమ్ మిర్రర్:** మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. దీనికి జీఎం ఎన్ రాధాకృష్ణ మందమర్రి ఏరియా సేవాసమితి అధ్యక్షురాలు శ్రీమతి ఎన్ శ్రీవాణి రాధాకృష్ణ హాజరై మహాత్మా గాంధీ, డా. బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. సెక్యూరిటీ గార్డ్స్ ఎస్ అండ్ పిసి ప్రదర్శించిన ప్లటూన్ వందనాన్ని జీఎం స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉద్యోగులకు, అధికారులకు, కార్మిక సంఘాల నాయకులకు, మహిళా సిబ్బందికి ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మహనీయుల ప్రాణత్యాగాల ఫలితంగానే ఈరోజు మనం స్వేచ్ఛావాయువులు పీలుస్తున్నామని, భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక అయిన భారతదేశంలో పుట్టడం మనందరి అదృష్టమని పేర్కొన్నారు.

దక్షిణ భారతదేశంలో వెలుగులు నింపుతున్న సింగరేణి, తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు తదితర రాష్ట్రాల పవర్ ప్లాంట్లకు బొగ్గు సరఫరా చేస్తూ దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోంది అన్నారు. అంతేకాకుండా డైవర్సిఫికేషన్ ప్రక్రియలో భాగంగా సింగరేణి విద్యుత్ ఉత్పత్తి రంగంలోకి కూడా విజయవంతంగా అడుగుపెట్టింది. సి అండ్ ఎండి డైరెక్టర్ల మార్గదర్శకత్వంలో, అందరం సమిష్టి కృషితో రక్షణతో కూడిన ఉత్పత్తి సాధిస్తే సింగరేణిని దేశంలోనే నంబర్ వన్ సంస్థగా నిలబెట్టవచ్చని పిలుపునిచ్చారు. రామకృష్ణాపూర్ ఓపెన్ కాస్ట్ (ఫేజ్-2) ను అతిత్వరలోనే ప్రారంభించబోతున్నామని వెల్లడించారు. దీనికి




సహకరించిన ఎస్టేట్స్, ఫారెస్ట్, సర్వే విభాగాల అధికారులను, సిబ్బందిని అభినందించారు. ఏరియాలోని వివిధ గనులు, డిపార్ట్‌మెంట్లలో ప్రతిభ కనబరిచిన 11 మంది ఉత్తమ ఉద్యోగులను జీఎం చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు. అనంతరం సింగరేణి హైస్కూల్ విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక బృంద నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం జి.ఎల్. ప్రసాద్, ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, సిఎమ్ఓఏఐ అధ్యక్షులు ఎస్. రమేష్, డిజిఎం పర్సనల్ సిహెచ్.అశోక్, ఏఐటియుసి బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్, కెకె ఏజెంట్ ఖధీర్, శాంతిఖని ఏజెంట్ సంతోష్ కుమార్, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ కే వెంకటేశ్వర్ రెడ్డి ,ఏరియా గనుల, విభాగాల ఉన్నతాధికారులు, ఉద్యోగులు, యూనియన్ నాయకులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**సర్పంచ్ సుర్వి సౌజన్య రాజు గౌడ్**

**సంస్థాన్ నారాయణపురం, ఆగష్టు 15(క్రైమ్ మిర్రర్):** దేశభక్తి, జాతీయ స్ఫూర్తి, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ అల్లందేవిచెర్వు గ్రామపంచాయతీలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో గ్రామ సర్పంచ్ సుర్వి సౌజన్య రాజు గౌడ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జెండాకు వందనం చేశారు. ఈ సందర్భంగా దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులను స్మరించుకుంటూ, దేశ ఐక్యత, సమగ్రత మరియు అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. 80 ఏళ్ల స్వతంత్ర భారతదేశం ఎన్నో సవాళ్లను అధిగమిస్తూ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని, గత 12 సంవత్సరాలుగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి, మౌలిక వసతులు, సాంకేతికత, ఆర్థిక వ్యవస్థ, రక్షణ మరియు సంక్షేమ రంగాల్లో గణనీయమైన పురోగతి సాధిస్తూ ప్రపంచంలో తన ప్రత్యేక స్థానాన్ని మరింత బలోపేతం చేసుకుంటోందని సర్పంచ్ పేర్కొన్నారు. అభివృద్ధి చెందిన, ఆత్మనిర్భర్, ప్రపంచానికి నాయకత్వం వహించే భారతదేశ నిర్మాణంలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని ఆమె ఆకాంక్షించారు. అనంతరం గ్రామపంచాయతీ పరిధిలోని ప్రాథమిక పాఠశాలలో హెడ్మాస్టర్ కనకసేన ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు. విద్యార్థులకు స్వాతంత్ర్య దినోత్సవ ప్రాధాన్యతను వివరించారు. అనంతరం వివిధ కార్యక్రమాల్లో ప్రతిభ



కనబరిచిన విద్యార్థులకు గ్రామ సర్పంచ్ సుర్వి సౌజన్య రాజు గౌడ్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. తదనంతరం గ్రామ సర్పంచ్ సుర్వి సౌజన్య రాజు గౌడ్ గ్రామపంచాయతీ పరిధిలోని కొత్తచెరువు వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో పంచాయతీ కార్యదర్శి కొర్ర నరేష్, ఉపసర్పంచ్ ముఖ్యర్ల కవితా స్వామి యాదవ్, పాలకవర్గ సభ్యులు సుర్వి వినోద్ గౌడ్, గుండు లింగస్వామి గౌడ్, అంతటి శివశంకర్ గౌడ్, గోదుమగడ్డ భవాని, లింగారెడ్డి, గ్రామ పెద్దలు అంతటి సురేష్ గౌడ్, సుర్వి కృష్ణ గౌడ్, సుర్వి సురేష్ గౌడ్, సుర్వి జంగయ్య గౌడ్, గంగదేవి బిక్షపతి, సుర్వి శ్రీకాంత్ గౌడ్ తదితరులతో పాటు గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, విద్యార్థినీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. దేశ స్వాతంత్ర్య విలువలను కాపాడుతూ గ్రామ అభివృద్ధి, ప్రజా సంక్షేమం మరియు భవిష్యత్ తరాల ఉజ్వల భవిష్యత్తు కోసం అందరూ ఐక్యంగా ముందుకు సాగాలని ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఆకాంక్షించారు.

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**పలు ప్రభుత్వ కార్యాలయాల్లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు**

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల పట్టణంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఇందులో భాగంగా మున్సిపల్ కార్యాలయం నందు మున్సిపల్ చైర్మన్ పందిరి గీత రమేష్, తాసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో విజయ్ కుమార్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో జెల్లా పాండు, పోలీస్ స్టేషన్ నందు సిఐ సురేష్



జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి శు బ, ా కా ం క్ష లు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గురులింగం, ఎస్సై వెంకట్ రెడ్డి,డిప్యూటీ ఎమ్మార్వో విజయ, ఆర్ఐ జానీ షరీఫ్, అదనపు ఆర్ఐ అమర్నాథ్ రెడ్డి, ఎంపీడీవో కార్యాలయం సూపర్ మనోహర్, కౌన్సిలర్స్ కో ఆప్షన్ సభ్యులు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# యాదాద్రి భువనగిరి జిల్లాలోని మూసీ ప్రక్షాళనకు డిపిఆర్‌ను ప్రకటించాలి

**గోదావరి జలాలను మూసీ పరిధిలోని కాలువలకు, చెరువులకు అనుసంధానం చేయాలి**

**పెండింగ్ ప్రాజెక్టుల, కాలువల పూర్తికై 31న ఇంద్ర పార్క్ దగ్గర నిర్వహిస్తున్న మహా ధర్నకు వేలాదిగా తరలి రండి**

**సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు యండి జహంగీర్ పిలుపు**




**భూధాన్ పోచంపల్లి, ఆగష్టు 15(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లాలోని మూసీ ప్రక్షాళనకు తక్షణం ప్రభుత్వం డిపిఆర్ ను ప్రకటించి విష జలాలనుండి ప్రజల ప్రాణాలను కాపాడాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు యండి జహంగీర్ డిమాండ్ చేశారు. శనివారం పోచంపల్లి సీపీఎం మండల కమిటీ సమావేశం సీపీఎం మండల కార్యాలయం, పోచంపల్లి మండలంలో కార్యదర్శివర్గ సభ్యులు పగిళ్ల లింగారెడ్డి అధ్యక్షతన జరగగా సమావేశానికి ముఖ్యతిథులుగా జహంగీర్ పాల్గొని మాట్లాడు పోచంపల్లి ప్రాంతం మూసీ జలాల విషపు కోరల్లో చిక్కుకొని రైతులు, వ్యవసాయ కూలీలు, ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. మూసీ నీళ్లతో పండే పంటల్లో, కూరగాయల్లో, పండ్ల తోటల్లో, చాపలు లల్లో కూడా విషపు అవశేషాలు ఉన్నాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారని వాటిని తిన్న ప్రజలు కూడా అనారోగ్యాల పాలౌతున్నారని అన్నారు. వీటి నుండి ప్రజలను, పంటలను కాపాడాలంటే మూసీ ప్రక్షాళన చేపట్టాలని, కాళేశ్వరం ద్వారా గోదావరి జలాలను షామీర్పేట చెరువులోకి తెచ్చి అక్కడినుండి ఏదుల బాధ చెరువునింపి గోదావరి జలాలను మూసీ పరిధిలోని కాలువలకు, చెరువులకు అనుసంధానం చేయాలని సూచించారు. జిల్లాలో రైతుల సాగునీరు పరిష్కారానికి, జిల్లాలను సస్యశ్యామలం చేయడానికి నిర్మాణం చేస్తున్న బస్వాపురం ప్రాజెక్టు, గంధమల్ల ప్రాజెక్టు, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుల నిర్మాణం కోసం , నిర్వాసితుల కోసం తగిన నిధులు కేటాయించాలని విడుదల చేయాలని, పెండింగ్ లో ఉన్న పిల్లాయపల్లి, బునాదిగాని కాలువ, ధర్మారెడ్డిపల్లి కాలువలకు నిధులు విడుదల చేసి పూర్తి చేయాలని, ఆసీఫ్ నగర్ కాలువ, బృందావనం కాల్వలను పునరుద్ధరణ చేపట్టాలని కోరుతూ ఈనెల 29,30, 31 తేదీలలో భువనగిరి నుండి హైదరాబాద్ ఇంద్ర పార్క్ వరకు నిర్వహిస్తున్న పాదయాత్రను 31న నిర్వహిస్తున్న ఇందిరా పార్క్ వద్ద నిర్వహిస్తున్న "మహాధర్న" కు వేలాదిగా ప్రజలు తరలి రావాలని జహంగీర్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా , మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి, మండల కార్యదర్శివర్గ సభ్యులు మంచాల మధు, ప్రసాదం విష్ణు, గూడూరు బుచ్చిరెడ్డి, మండల కమిటీ సభ్యులు నెల్లికంటి జంగయ్య, సామ జంగారెడ్డి, పత్తి బిక్షపతి, బోయపల్లి పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ చౌక్‌లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర వేడుకలు

**స్వాతంత్ర ఫలాలు చివరి పేద ఇంటికి చేరాలి:వోడ్నాల శ్రీనివాస్**



**రామకృష్ణాపూర్, ఆగష్టు 15 ( క్రైమ్ మిర్రర్):** దేశ స్వాతంత్ర ఫలాలు పల్లెలు, గ్రామాలలోని చివరి పేద ఇంటి వరకు అందినప్పుడే స్వాతంత్ర పోరాటానికి నిజమైన సార్థకత లభిస్తుందని కాంగ్రెస్ పార్టీ క్యాతనపల్లి మున్సిపాలిటీ పట్టణ అధ్యక్షుడు వోడ్నాల శ్రీనివాస్ పేర్కొన్నారు. 80వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని రాజీవ్ చౌక్‌లో గల రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించి, మున్సిపాలిటీ ప్రజలందరికీ స్వాతంత్ర దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేశారు.అనంతరం వోడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ నాటి స్వాతంత్ర ఉద్యమంలో ఎంతో మంది త్యాగధనులు తమ ప్రాణాలను అర్పించి నవభారత నిర్మాణానికి బలమైన పునాది వేశారని, వారి త్యాగాలను స్మరించుకుంటూ నివాళులర్పించడం మనందరి బాధ్యత అని అన్నారు.రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకుంటూ, సంక్షేమ పథకాలను పారదర్శకంగా ఇంటింటికి తీసుకెళ్తోందని తెలిపారు.గతంలో ప్రజలు దూరమైన అనేక కీలక పథకాలను పునరుద్ధరిస్తూ ప్రభుత్వం వేగవంతంగా అడుగులు వేస్తోందని ఆయన వివరించారు. అందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 1.60 కోట్లకు పైగా అర్హులకు కొత్తగా స్మార్ట్ రేషన్ కార్డులను అందజేస్తున్నట్లు తెలిపారు. అలాగే అర్హులైన 3 లక్షల మంది లబ్ధిదారులకు కొత్తగా పెన్షన్లు మంజూరు చేయడం జరుగుతోందన్నారు. నిరుపేదల సొంతింటి కలను నిజం చేసే ఇందిరమ్మ ఇళ్లతో పాటు అన్ని రకాల సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందుతున్నాయని పేర్కొన్నారు.ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు చురుగ్గా నిలవాలని పిలుపునిచ్చారు. అనంతరం "భారత్ మాతాకీ జై", "మహాత్మా గాంధీ అమర్ రహే" అంటూ నాయకులు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరించిన డాక్టర్ కపిల్ కుమార్ అగర్వాల్

**అనంతరం 800 మంది పాఠశాల విద్యార్థులకు అల్పాహార సేవ నిర్వహించారు**

**క్రైమ్ మిర్రర్, ఎల్బీనగర్,ఆగస్టు 15:** స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కృష్ణ గోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో తమ కార్యాలయంలో డాక్టర్ కపిల్ కుమార్ అగర్వాల్ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలో సుమారు 800 మంది విద్యార్థులకు అల్పాహారం ఏర్పాటు చేశారు. విద్యార్థులు ఉత్సాహంగా అల్పాహారం స్వీకరిస్తూ "భారత్ మాతా కీ జై" అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు దినేష్ కృష్ణ గోపాల్ సేవా సమితి ప్రతినిధులను ఆత్మీయంగా స్వాగతించారు. దేశభక్తి, సేవాభావం, మానవత్వాన్ని చాటేలా నిర్వహించిన ఈ కార్యక్రమం తమకు ఎంతో ఆనందం, సంతృప్తిని కలిగించిందని సమితి ప్రతినిధులు తెలిపారు. "సేవా పరమో ధర్మః, మానవులోనే మాధవుని దర్శనం" అనే సేవా స్ఫూర్తితో కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పేర్కొన్నారు.




# జిల్లా పోలీస్ కార్యాలయంలో జాతీయ పతాక ఆవిష్కరణ.

**జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్**



**నల్లగొండ నిఘా ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):** 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని, నల్గొండ జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్, జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం పోలీస్ అధికారులు, సిబ్బందికి, జిల్లా ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను సైతం త్యాగం చేసిన, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలన్నారు. వారి త్యాగాల స్ఫూర్తితో దేశ సమగ్రత, జాతీయ సమైక్యత, సోదరభావాన్ని కాపాడుకుంటూ దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ, తమవంతు బాధ్యతను నిర్వర్తించాలని ఆకాంక్షించారు. దేశ సమగ్రత, ఐక్యతతో పాటు శాంతి భద్రతలను పరిరక్షించడంలో, పోలీస్ శాఖ కీలక పాత్ర పోషిస్తుందని ఎస్పీ తెలిపారు. ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణ పోలీసుల ప్రధాన బాధ్యతని, ప్రజలకు మరింత చేరువగా ఉంటూ వారికి మెరుగైన, నాణ్యమైన సేవలను అందించాలని పోలీస్ అధికారులు, సిబ్బందికి సూచించారు. విధి నిర్వహణలో క్రమశిక్షణ, అంకితభావం, నిజాయితీతో పనిచేస్తూ పోలీస్ శాఖ ప్రతిష్టను మరింత పెంచాలని ఎస్పీ పవార్ కోరారు. ప్రజల సహకారంతో శాంతియుత వాతావరణాన్ని కొనసాగిస్తూ, నల్గొండ జిల్లాను మరింత సురక్షితమైన జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను గౌరవించినప్పుడే నిజమైన స్వాతంత్ర్యం

**చైర్‌పర్సన్ గోడిసెల సంధ్యారాణి**

**ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు**

**రామకృష్ణాపూర్ ఆగస్టు 15 (క్రైమ్ మిర్రర్):** సమాజంలో మహిళలపై ఉన్న వివక్షను వీడి, మహిళా అధికారులు, ప్రజాప్రతినిధులను ప్రతి ఒక్కరూ గౌరవించినప్పుడే నిజమైన స్వాతంత్ర్యానికి అర్థం ఉంటుందని మున్సిపల్ చైర్‌పర్సన్ గోడిసెల సంధ్యారాణి స్పష్టం చేశారు. క్యాతనపల్లి మున్సిపల్ కార్యాలయ ఆవరణలో శనివారం 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.అనంతరం సంధ్యారాణి మాట్లాడుతూ దేశ స్వేచ్ఛ కోసం ప్రాణాలర్పించిన మహానుభావుల త్యాగాలు చిరస్మరణీయమని కొనియాడారు. మున్సిపాలిటీ పరిధిలో పండుగలు, సెలవులను సైతం లెక్కచేయకుండా ప్రజల ఆరోగ్యం, పరిసరాల పరిశుభ్రత కోసం శ్రమిస్తున్న మున్సిపల్ కార్మికుల సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలు గడుస్తున్నా సమాజంలో నేటికీ మహిళలపై చిన్నచూపు కొనసాగడం బాధాకరమన్నారు. సమాజంలో ప్రతీ ఒక్కరూ పరస్పర గౌరవాన్ని పాటిస్తూ బాధ్యతాయుతమైన పౌరులుగా దేశాభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ, కౌన్సిలర్లు, అధికారులు, మున్సిపల్ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.





# సైబరాబాద్ లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**సైబరాబాద్ క్రైమ్ మిర్రర్ :** సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కమిషనర్ డా. ఎం. రమేష్ జాతీయ జెండాను ఆవిష్కరించి పోలీస్ సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, 80 ఏళ్ల స్వాతంత్ర్య భారతం బలమైన ప్రజాస్వామ్యంతో ముందుకు సాగుతోందన్నారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన భారత్ లక్ష్య సాధనకు పోలీస్ శాఖ శాంతిభద్రతలతో సహకరిస్తుందని తెలిపారు. హైదరాబాద్‌లో పెట్టుబడులు పెరగడానికి పోలీసుల పాత్ర కీలకమన్నారు. విధి నిర్వహణలో అత్యుత్తమ సేవలు అందించిన 4 మందికి ఉత్తమ సేవా పతకాలు, 15 మందికి సేవా పతకాలు అందజేశారు. పోలీస్ సిబ్బంది పిల్లలకు బహుమతులు ఇచ్చి సీపీ ముచ్చటించారు. ఈ కార్యక్రమం లో సైబరాబాద్ సీపీ డా. ఎం. రమేష్, సైబరాబాద్ జాయింట్ సీపీ(ట్రాఫిక్) సన్ ప్రీత్ సింగ్, అడ్మిన్ డీసీపీ టి. అన్నపూర్ణ, కూకట్పల్లి డీసీపీ రితిరాజ్, కుత్బుల్లాపూర్ డీసీపీ ఎన్. కోటి రెడ్డి, శేరిలింగంపల్లి డీసీపీ సి. హెచ్. శ్రీనివాస్, డీసీపీ స్పెషల్ బ్రాంచ్ వై.వి.ఎస్. సుధీంద్ర, ఎస్ఓటీ (ఎస్ ఓ టీ ) డీసీపీ శోభన్ కుమార్, సైబరాబాద్ సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్ డీసీపీ సంజీవ్ ఏడీసీపీలు, ఏసీపీలు, పోలీస్ ఉన్నతాధికారులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# అమరవీరుల త్యాగ ఫలితమే స్వతంత్రం దినోత్సవం

**మాజీ సర్పంచ్ బాషిపాక రామన్న**

**క్రైమ్ మిర్రర్, నాంపల్లి:** 80వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా శని వారం సుంకిశాల గ్రామం లోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఏర్పాటుచేసిన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న బాషిపాక రామన్న ఈ సందర్భంగా మాట్లాడుతూ మన దేశానికి వర్తక వ్యాపారానికి వచ్చినటువంటి బ్రిటిష్ వారు మన దేశాన్ని 200 సంవత్సరాలుగా పరిపాలించి మన దేశంలో ఉన్న సంపదను దోచుకుని మనలను బానిసలుగా చేసి పరిపాలిస్తుంటే మన దేశంలోని ఎంతోమంది ప్రాణ త్యాగాల వల్ల, సుభాష్ చంద్రబోస్, మహాత్మా గాంధీ, పోరాట ఫలితంగా మన దేశానికి స్వాతంత్రం వచ్చిందని, ఎంతోమంది మరొక వీరుల త్యాగ ఫలితమే ఈ రోజు స్వతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నామని అన్నారు ఈ సందర్భంగా వారిని గుర్తు చేస్తూ వారి బాటలో నడవాలన అదే విధంగా భారత సరిహద్దులో దేశాన్ని కాపాడుతున్న జవానులను, దేశానికి అన్నం పెడుతున్న రైతులను గౌరవించాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, యువకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# కొత్తపేట డివిజన్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**కాలనీల్లో జాతీయ జెండాను ఆవిష్కరించిన మాజీ కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్**

**క్రైమ్ మిర్రర్, ఎల్బీనగర్,ఆగస్ట్ 15;** కొత్తపేట డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో కొత్తపేట డివిజన్ మాజీ కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్ పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించి, స్వాతంత్ర్య సమరయోధులకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పవన్ కుమార్ మాట్లాడుతూ, ఎందరో మహనీయుల త్యాగాల ఫలితంగానే దేశ ప్రజలు స్వాతంత్ర్యాన్ని అనుభవిస్తున్నారని అన్నారు. స్వాతంత్ర్య విలువను ప్రతి ఒక్కరూ గుర్తించి, దేశ అభివృద్ధిలో తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. చిన్నారుల్లో చిన్ననాటి నుంచే దేశభక్తి, జాతీయ జెండాపై గౌరవం, దేశం పట్ల బాధ్యత వంటి విలువలను పెంపొందించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. నేటి



పిల్లలే రేపటి భారతదేశ భవిష్యత్తు అని, వారు మంచి పౌరులుగా ఎదిగి దేశ ప్రగతిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. వేడుకల్లో కాలనీవాసులు, యువత, మహిళలు, పెద్దలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా “భారత్ మాతాకీ జై”, “వందే మాతరం” నినాదాలతో దేశభక్తి స్ఫూర్తిని చాటారు.

# మన్సూరాబాద్ డివిజన్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**జాతీయ జెండా ఎగురవేసిన మాజీ జి హెచ్ ఎం సి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మారెడ్డి**

క్రైమ్ మిర్రర్,ఆగస్ట్ 15:మన్సూరాబాద్ డివిజన్ వ్యాప్తంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు దేశభక్తి ఉత్సాహంతో ఘనంగా నిర్వహించారు. వివిధ కాలనీలు, ప్రధాన కూడళ్లలో నిర్వహించిన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాల్లో మాజీ జి హెచ్ ఎం సి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మాజీ కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మువ్వన్నెల జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జెండా ఎగరేసిన ప్రతి క్షణం మన గుండెల్లో దేశభక్తి మరింత ఎగసే క్షణం అని పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ ఐక్యత, సమగ్రతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. మన్సూరాబాద్ పెద్ద చెరువు, మన్సూరాబాద్ చౌరస్తా, బొమ్మలగుడి చౌరస్తా, కాస్మోపాలిటన్ కాలనీ, శ్రీరామ్ నగర్ కాలనీ, ప్రశాంత్ నగర్



కాలనీ, సీఆర్ఎన్ క్లేవ్ కాలనీ, పద్మావతి నగర్, ఐరిస్ ఫ్లోరెట్ స్కూల్, వివేకానంద కాలనీ తదితర ప్రాంతాల్లో జాతీయ జెండా ఎగురవేసి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఆయా కాలనీల సంక్షేమ సంఘాల సభ్యులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, మహిళా మోర్చా నాయకులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొని జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించారు. దేశభక్తి నినాదాలతో ఆయా ప్రాంతాలు మార్మోగాయి.

# మువ్వన్నెల జెండా నీడలో గుండాల ఘనంగా స్వాతంత్ర్య సంబరాలు

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో , ఆగస్టు 15 (క్రైమ్ మిర్రర్):** భారత స్వాతంత్ర్య 80వ దినోత్సవ వేడుకలు గుండాల మండలంలో శనివారం ఘనంగా జరిగాయి. మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, రాజకీయ పార్టీల కార్యాలయాలు, యువజన సంఘాల ఆధ్వర్యంలో జాతీయ జెండాలను ఆవిష్కరించి దేశభక్తిని చాటుకున్నారు. మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయం వద్ద ఎమ్మార్వో హరికృష్ణ, ప్రెస్‌క్లబ్ వద్ద అధ్యక్షులు సిరిపురం దశరథ, ఛత్రపతి శివాజీ యూత్ అసోసియేషన్ వద్ద అధ్యక్షులు రొయ్యల ఉపేందర్, ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు గంధం చంద్రకళ, కస్తూర్బా బాలికల పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్సై వి. సైదులు, విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద ఏఈ అంబాల నర్సింహ్మ జాతీయ జెండాలను ఆవిష్కరించారు. మండలంలోని వివిధ గ్రామపంచాయతీల వద్ద గ్రామ సర్పంచులు జాతీయ జెండాలను ఎగురవేశారు. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద ఎం.డి. ఖలీల్, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద మండల పార్టీ అధ్యక్షులు ఇమ్మడి దశరథ, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు కొడపర్తి భాస్కర్, బీజేపీ కార్యాలయం వద్ద అధ్యక్షులు పింగళి విజయ్ భాస్కర్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించి స్వాతంత్ర్య సమరయోధులు, మహనీయులకు ఘనంగా నివాళులు అర్పించారు. దేశ స్వాతంత్ర్యం కోసం మహనీయులు చేసిన త్యాగాలను స్మరించుకుంటూ దేశ ఐక్యత, సమగ్రతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పలువురు పిలుపునిచ్చారు. మండలంలోని పలు ప్రాంతాల్లో జరిగిన వేడుకల్లో వివిధ పార్టీల నాయకులు, ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈరసరపు యాదగిరి గౌడ్ ద్యాప కృష్ణ రెడ్డి ,ఏలూరి రామ్ రెడ్డి, సర్పంచ్ దేవనబోయిన ఐలయ్య,ఉప సర్పంచ్ ఆవుల సాయి ప్రసాద్, పొడిచేటి వెంకన్న , దేవరాయ రమేష్, మందాడి రామకృష్ణారెడ్డి, గిరికత్తుల శీను, నాగెల్లి రమేష్,పోలీసు సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు, యువత, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

